ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 25.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లక్నోలో రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభిస్తారు.

2. మాదకద్రవ్యాలు , మానవ అక్రమ రవాణా , సైబర్ నేరాలు , వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా రాష్ట్రాలు చేస్తున్న పోరాటాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

3 ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు క్రిస్మస్ పండగను జరుపుకుంటున్నారు.

4. ఆరావళి పర్వత శ్రేణుల్లో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడాన్ని పూర్తిగా నిషేధించాలని రాష్ట్రాలకు కేంద్ర పర్యావరణ, అటవీ, మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**PM LUCKNOW**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లక్నో లో పర్యటిస్తారు. మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించి ప్రసంగిస్తారు. స్వతంత్ర భారతదేశంలోని మహనీయుల జీవితం, వారి ఆదర్శాలు వారసత్వాన్ని గౌరవించాలనే నరేంద్రమోదీ దార్శనికతకు రాష్ట్ర ప్రేరణ స్థల్ నిదర్శనంగా నిలుస్తుంది . 65 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 230 కోట్ల రూపాలయ వ్యయంతో ఈ ప్రేరణ స్థల్ నిర్మించారు. ఈ సముదాయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ

వాజ్‌పేయిల 65 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాలు ఉన్నాయి . ప్రజా జీవితానికి వారు చేసిన విశిష్ట సేవలకు ప్రతీకగా నిలుస్తాయి. ఇందులో సుమారు 98 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, కమలం ఆకారంలో అత్యాధునిక మ్యూజియం రూపొందించారు.

**NSD**

**CHRISTMAS**

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు క్రిస్మస్ పండగను జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు యేసుక్రీస్తు జననాన్ని గుర్తుచేసుకుం టు క్రిస్మస్ చెట్టు , కాగితపు నక్షత్రం , హోలీ దండలతో తమ ఇళ్లను అలంకరించుకుని బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్నారు. ఈ సంవత్సరం మేలో ఎన్నికైన తర్వాత పోప్ లియో మొదటిసారిగా క్రిస్మస్ వేడుకలకు అధ్యక్షత వహిస్తున్నారు. సంవత్సరానికి రెండుసార్లు ఉర్బి ఎట్ ఓర్బి సందేశం, ఆశీర్వాదం ప్రజలకు అందిస్తారు.

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రేమ, కరుణ సందేశాన్ని తెలియజేస్తుందని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. మానవాళి సంక్షేమం కోసం ప్రభువైన యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని ఇది అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సమానత్వం, సేవ విలువలను మరింత పటిష్టం చేసేందుకు, ప్రజలకు స్ఫూర్తిని అందిస్తుందని ముర్ము అన్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఈ క్రిస్మస్ పండగ ప్రతి ఇంటికి ఆనందం , విజయం, శ్రేయస్సును తీసుకురావాలని ఓం బిర్లా ఒక సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**SHAH- TERRORISM**

మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణా , సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా రాష్ట్రాలు చేస్తున్న పోరాటా లకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. గతంలో దేశంలో శాంతిభద్రతల విషయంలో వామపక్ష తీవ్రవాదం , జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం , ఈశాన్య రాష్ట్రాలలో సాయుధ గ్రూపులు అనే మూడు పెద్ద సవాళ్లు ఉండేవని అమిత్ షా చెప్పారు. పంచకులలో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి పదేళ్లు అయిన తర్వాత , ఈ ప్రాంతాలలో శాంతి నెలకొందని, దేశం సురక్షితంగా ఉందని అన్నారు.

బైట్ ... అమిత్ షా

**NSD**

**PM DELHI METRO**

ఢిల్లీ మౌలిక సదుపాయాలకు గణనీయమైన ప్రోత్సాహం లభించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఢిల్లీ మెట్రో ప్రాజెక్ట్ 5వ దశలో భాగంగా మూడు కొత్త కారిడార్లకు క్యాబినెట్ ఆమోదం తో రాజధాని మెట్రో నెట్‌వర్క్ విస్తరిస్తుందని , దీంతో ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని మోదీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

**REV CABINET - DELHI METRO**

ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులో భాగంగా దాదాపు 12 వేల 15 కోట్ల రూపాయల విలువైన మూడు కొత్త కారిడార్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం తర్వాత సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ... ఈ కొత్త కారిడార్లలో 13 కొత్త మెట్రో స్టేషన్లు నిర్మిస్తారని చెప్పారు. మెట్రో కనెక్టివిటీతో రోజుకు దాదాపు 60 వేల మంది కార్యాలయ సిబ్బందికి , రెండు లక్షల మంది సందర్శకులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గత 11 సంవత్సరాలలో మెట్రో రంగంలో విప్లవాత్మక మార్పులు సంభవించాయని మంత్రి చెప్పారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

## CENTRE ARAVALLI

ఆరావళి పర్వత శ్రేణుల్లో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడాన్ని పూర్తిగా నిషేధించాలని కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుండి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న ఆరావళి శ్రేణిని అక్రమ మైనింగ్ నుండి రక్షించడమే లక్ష్యంగా ఈ ఆదేశాలిచ్చినట్లు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తెలిపింది. మొత్తం ఆరావళిలో మైనింగ్ నిషేధించాల్సిన అదనపు ప్రాంతాలు , మండలాలను గుర్తించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ , ICFREని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇప్పటికే పనిచేస్తున్న గనుల కోసం , సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని పర్యావరణ రక్షణలను ఖచ్చితంగా పాటించాలని , సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని కేంద్రం ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ , స్థిరమైన మైనింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండేలా చూడటానికి, ప్రస్తుతం కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలను అదనపు పరిమితులతో కఠినంగా నియంత్రించాలని, ఆ శాఖ తెలిపింది. ఎడారీకరణను నిరోధించడంలో , జలాశయాలను, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం తో పాటు ఈ ప్రాంతం లో పర్యావరణ రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## NADDA- HEALTH OUTCOMES FORUM

దేశంలో మలేరియా కేసులు 80 శాతానికి పైగా, మరణాలు 78 శాతం తగ్గుముఖం పట్టాయని, కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'అడ్వాన్సింగ్ పబ్లిక్ హెల్త్ అవుట్‌కమ్స్ ఫోరమ్ 2025'లో ప్రసంగిస్తూ , 30 వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ధృవీకరణను పొందాయని నడ్డా తెలిపారు. ప్రతి రెండు వేల జనాభాకు ఒక ఏఏఎంను ఏర్పాటు చేయాలని

ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని , ఇది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బలోపేతా నికి ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. క్షయవ్యాధిపై మాట్లాడుతూ ... భారతదేశం టీబీ కేసుల సంఖ్యలో 21 శాతం తగ్గుదల సాధించిందని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య ఫలితాలలో గణనీయమైన పురోగతిని కూడా ప్రస్తావించారు. 2014లో లక్ష జననాలకు 130గా ఉన్న మాతృ మరణాల నిష్పత్తి ఈ సంవత్సరంలో 88కి తగ్గిందని పేర్కొన్నారు. అదే సమయంలో , శిశు మరణాల రేటు ప్రస్తుత సంవత్సరంలో 27కి తగ్గింద ని తెలిపారు . ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన లక్షలాది కుటుంబాలకు ఆర్థిక రక్షణను కల్పిస్తుందని, ప్రజల ఖర్చులను 69 శాతం నుండి 39 శాతానికి తగ్గించిందని నడ్డా తెలిపారు.

**NSD**

**JAYANT-AI SKILLING**

ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, శిక్షణ సంస్థల మధ్య AI సామర్థ్యాలను పెంపొందించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి జయంత్ చౌదరి చెప్పారు . ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉండేలా దేశంలోని శిక్షణా వ్యవస్థలు ఉండాలని సూచించారు. విద్య, వృత్తి శిక్షణ, శ్రామిక శక్తి అన్నింటిలో AI నైపుణ్యాలను పొందుపరచడంతో, ప్రభుత్వం AI-ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వి కసిత్ భారత్ కు పునాది వేస్తోందని న్యూఢిల్లీలో స్కిల్లింగ్ ఫర్ AIపై జరిగిన సమావేశం లో చౌదరి అన్నారు. పరిశోధన, ఇంజనీరింగ్ నుండి ఆరోగ్య సంరక్షణ, తయారీ, సేవలు, పాలనలో AI ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**TELANGANA INDUSTRY EXPRESSED CONCERNS**

తెలంగాణలో తీసుకుంటున్న ఆకస్మిక, విధాన ఉత్తర్వుల పై పలు వాణిజ్య, పరిశ్రమ సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి . ఆకస్మిక మార్పులు రాష్ట్ర వృద్ధి కి ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించాయి. విద్యుత్ సుంకాల నియమాలు , పునరుత్పాదక ఇంధన అనుమతులు లేకపోవడం, హైదరాబాద్ పారిశ్రామిక భూముల పరివర్తన విధానం కింద ప్రభుత్వ ఆదేశాలను

అమలు చేయడం వంటి సమస్యలను పునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. తెలంగాణ వాణిజ్య , పరిశ్రమల సమాఖ్య , తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య , తెలంగాణ ఇనుము, ఉక్కు తయారీదారుల సంఘం , తెలంగాణ రాష్ట్ర సాధన తయారీదారుల సంఘం వంటి సుమారు 50,000 కంటే ఎక్కువ తయారీ, సేవల పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 12కి పైగా పారిశ్రామిక సంఘాలు సమావేశం అయ్యాయి . HILTP గురించి చర్చిస్తూ , పునరావాస మద్దతు , పరిహార విధానాలపై స్పష్టత లేకపోవడం తో గందరగోళాన్ని సృష్టించవచ్చని FTCCI అధ్యక్షుడు ఆర్. రవి కుమార్ మీడియాకు తెలిపారు.

**NSD**

**IMD- EVENING**

జమ్మూ కాశ్మీర్ , లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్ , పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్‌లలో రాగల రెండు నుండి మూడు రోజుల పాటు దట్టమైన పొగమంచు పరిస్థితులుం డే అకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. తూర్పు మధ్యప్రదేశ్ , ఒడిశా, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో ఈ నెల 28 వరకు దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని తెలిపింది. శనివారం వరకు ఉత్తరాఖండ్‌లో తీవ్రమైన చలి పరిస్థితులు ఉంటాయని , బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో రేపటి వరకు చలి పరిస్థితులు కొనసాగుతాయని IMD అంచనా వేసింది.

**NSD**

**CRICKET - VIJAY HAZARE TROPHY**

దేశవాళీ క్రికెట్ , విజయ్ హజారే ట్రోఫీ ప్రారంభ రోజున భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ శతకాలు చేశారు. నిన్న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ 1లో జరిగిన మ్యాచ్ లో ఆంధ్రప్రదేశ్ పై ఢిల్లీ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది . ఢిల్లీ తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీ 101 బంతుల్లో 131 పరుగులు చేశారు.

**SINGHAL EP-I 24.12.2025**
**REV CABINET - DELHI METRO**

Union Cabinet has approved three new corridors as part of Delhi Metro's Phase 5 (A) Project worth around 12 thousand 15 crore rupees. These corridors are R.K Ashram Marg to Indraprastha, Aerocity to Airport Terminal -1, and Tughlakabad to Kalindi Kunj. Briefing media in New Delhi after the cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, with this expansion, the Delhi metro netwok will cross 400 kilometers. He said, 13 new metro stations will constructed. He said, the R K Ashram Marg - Indraprastha section will be an extension of the Botanical Garden- R.K. Ashram Marg corridor. It will provide Metro connectivity to the Central Vista area, which is currently under redevelopment. Mr Vaishnav informed that the Central Vista corridor will provide connectivity to all the Kartavya Bhawans thereby providing door step connectivity to the office goers and visitors in this area. He said, with this metro connectivity around 60 thousand office goers and two lakh visitors will get benefitted on daily basis. The Minister said, in the last 11 year, revolutionary changes have been witnessed in metro sector.

(**Byte - Ashwini Vaishnaw)**

**<><>DIPENDRA/ANUPAM/1650**

**SJ MP-II 25.12.2025**
**CHRISTMAS**

Christmas is being celebrated across the globe today. Christians all over the world celebrate Christmas to mark the birth of Jesus Christ. On the occasion, people decorate their houses by putting a Christmas tree, illuminated paper star, Holly wreaths and exchange gifts. Churches of all denominations are organising special Christmas services and events. Pope Leo XIV is presiding over the Christmas celebrations for the first time after being elected in May, this year. Today, the pope will celebrate a Christmas Day Mass and deliver a twice-yearly "Urbi et Orbi" (to the city and the world) message and blessing.

**CHIRAG/NET/0342 HRS**

**SJ MP-I 25.12.2025**
**PM LUCKNOW**

Prime Minister Narendra Modi will visit Lucknow, today on the occasion of 101st birth anniversary of former Prime Minister Bharat Ratna Atal Bihari Vajpayee. At around 2:30 PM, the Prime Minister will inaugurate Rashtra Prerna Sthal and also address a public gathering on the occasion. Driven by the vision of Prime Minister Narendra Modi to honour the legacy of luminaries of independent India, Rashtra Prerna Sthal will serve a tribute to the life, ideals, and enduring legacy of one of India's most revered statesmen, whose leadership left a profound impact on the nation's democratic, political, and developmental journey.

More from our correspondent..

**V/C-SUSHIL CHANDRA TIWARI**

"***Rashtra Prerna Sthal has been developed as a landmark national memorial and inspirational complex of enduring national significance. Constructed at an approximate cost of ₹230 crore and spread across an expansive area of 65 acres, the complex is envisioned as a permanent national asset dedicated to fostering leadership values, national service, cultural consciousness, and public inspiration. The complex features 65-feet-high bronze statues of Dr. Syama Prasad Mookerjee, Pandit Deendayal Upadhyaya, and Former Prime Minister Atal Bihari Vajpayee, symbolising their seminal contributions to India's political thought, nation-building, and public life. It also houses a state-of-the-art museum designed in the form of a lotus-shaped structure, spread over approximately 98,000 square feet. SUSHIL CHANDRA TIWARI, AAKASHWANI NEWS, LUCKNOW".***

**SUSHIL CHANDRA TIWARI/ LUCKNOW/MAIL/0410 HRS**

**SJ MP-I 25.12.25**

**JAYANT-AI SKILLING**

Minister of Skill Development and Entrepreneurship, Jayant Chaudhary has emphasized on building AI capabilities between government, industry, academia and training institutions to ensure country's training systems remain responsive to real-world demand. Chairing a meeting on Skilling for AI in New Delhi, Mr Chaudhary said that by embedding AI skills across education, vocational training and the workforce, the government is laying the foundation for a Viksit Bharat in an AI-enabled global economy. During the meeting, the minister reviewed the IndiaAI Mission's FutureSkills pillar and other key initiatives including AI

Careers for Women (TechSaksham 2.0) and AI training under PMKVY 4.0.

Ministry of Skill Development and Entrepreneurship in a statement said that discussions underscored the importance of continuous upskilling and reskilling across the workforce. Emphasis was placed on developing talent across the AI value chain, from research and engineering to sector-specific applications in healthcare, manufacturing, services, and governance, while upholding principles of responsible and ethical AI use.

The Ministry added that priority areas identified included integrating foundational AI modules into existing vocational curricula, strengthening institutional infrastructure, expanding early-stage AI literacy initiatives, deepening industry partnerships, and ensuring regulatory agility. The deliberations marked an important step towards enhancing and scaling current initiatives, reaffirming MSDE’s central role in preparing India’s people for leadership in an AI-enabled future.

**<><>SAUMYA/ARZOO/0413/HRS**

**SINGHAL EP I 24.12.25**

**PM DELHI METRO**

Prime Minister Narendra Modi today highlighted that Delhi's infrastructure has got a major boost. In a social media post, Mr Modi said Cabinet's approval for three new corridors as part of Delhi Metro's Phase V(A) Project will expand the capital's metro network, thus boosting 'Ease of Living' and reducing congestion.

<><>Suparna/2055 hrs

**SINGHAL NP I 24.12.25**

**NADDA- HEALTH OUTCOMES FORUM**

Health and Family Welfare Minister, JP Nadda today said that malaria incidence in the country is declining by over 80 per cent and deaths by 78 per cent, showcasing India’s transition from a high-burden malaria country to a high-impact state. Addressing the Advancing Public Health Outcomes Forum 2025 in New Delhi, Mr Nadda said that over 30 thousand Ayushman Arogya Mandirs (AAM) have received National Quality Assurance Standards (NQAS) Certification. He also noted that the government aims to establish one AAM for every two thousand population and said that this reflects the government’s commitment to strengthening primary healthcare.

On tuberculosis, the Minister highlighted that India has achieved a 21

per cent decline in TB incidence, significantly higher than the global decline of 12 per cent. He also underlined significant gains in maternal and child health outcomes. He mentioned that the Maternal Mortality Ratio has declined to 88 in this year which was 130 per lakh live births in 2014. Meanwhile, the Infant Mortality Rate has reduced to 27 in the current year.

Mr Nadda further stated that Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana has significantly reduced out-of-pocket expenditure from 69 per cent to 39 per cent, strengthening financial protection for millions of families.

The Minister highlighted that sustained national efforts have led to tangible progress in controlling diseases, expanding immunisation coverage, and strengthening institutional and scientific capacities. He also noted that progress in disease control and immunisation reflects not isolated programmes, but institutional strength, Jan Bhagidari, and sustained political commitment. During the event, Mr Nadda also released four reports highlighting India’s achievements in Malaria, TB, Lymphatic Filariasis, and Immunisation.

**<><>ARZOO/ROHAN/SUPARNA/2034HRS**

**SINGHAL NP I 24.12.25**
**BIRLA-CHRISTMAS**

Lok Sabha Speaker Om Birla today extended Christmas greetings to all citizens, wishing them a Christmas filled with joy, peace, and love. In his message, Mr Birla said that this festive season of togetherness and goodwill may bring happiness, success, and prosperity to every home.

**<><>ARZOO/ROHAN/2059HRS**

**SINGHAL EP I 24.12.2025**

**SHAH- TERRORISM (take suitably with Panchkula story)**

Union Home Minister Amit Shah has said that the government stands like a rock with the states in their fight against drug and human trafficking, cybercrime, and organised crime. Mr. Shah said that a few years ago, there were three big challenges in the country in the matter of law and order - left-wing extremism, terrorism in Jammu and Kashmir, and armed groups in the northeast. Addressing a function in Panchkula, he said that after 10 years of the formation of the present government, there is peace in these

three areas, and the country is safe on all three fronts.
<><><>PARAS/NET/1952

**SINGHAL EP I 24.12.25**
**CENTRE ARAVALLI**

Centre has issued directions to the States for a complete ban on the grant of any new mining leases in the Aravallis in a major step towards conservation and protection of the entire Aravalli Range stretching from Delhi to Gujarat from illegal mining. Environment, Forest and Climate Change Ministry said in a statement that this prohibition applies uniformly across the entire Aravalli landscape and is intended to preserve the integrity of the range. The directions are aimed at safeguarding the Aravallis as a continuous geological ridge extending from Gujarat to the National Capital Region, and at stopping all unregulated mining activities.

The Ministry has also directed Indian Council of Forestry Research and Education, ICFRE to identify additional areas and zones in the entire Aravallis, where mining should be prohibited. This is over and above the areas already prohibited for mining by the Centre, based on ecological, geological and landscape-level considerations. This exercise by the Centre would further enlarge the coverage of areas protected and prohibited from mining in the entire Aravallis, keeping in mind the local topography, ecology and biodiversity.

The Centre has also directed that for the mines already in operation, the State Governments concerned shall ensure strict compliance with all environmental safeguards and in conformity with the Supreme Court's order. Ongoing mining activities are to be regulated stringently, with additional restrictions, to ensure environmental protection and adherence to sustainable mining practices.

Government has expressed commitment towards long-term protection of the Aravalli ecosystem, recognising its critical role in preventing desertification, conserving biodiversity, recharging aquifers, and environmental services for the region.

<><>Suparna/1932 hrs

**SJ::ANJALI MP-I 25.12.2025**
**TELANGANA INDUSTRY EXPRESSED CONCERNS**

In Telangana, several trade and industry bodies have expressed concerns over recent policy and regulatory developments and cautioned that abrupt changes could hinder the state growth story. They have urged the state government to reconsider these pressing issues, which include power tariffs rules, the lack of renewable energy clearances and the sudden implementation of government orders under the Hyderabad Industrial Lands Transformation Policy (HILTP). Among others. About a dozen industry bodies, including the Federation of Telangana Chambers of Commerce and Industry (FTCCI), Telangana Industrialists Federation (TIF), Telangana Iron and Steel Manufacturers Association (TISMA), Telangana State Tool Manufacturers Association (TSTMA) among others represent the interests of over 50,000 manufacturing and services units. Discussing HILTP, they raised concerns about the lack of clarity on relocation support and compensation mechanisms, warning that relocation without ready and integrated infrastructure could unleash chaos. FTCCI President R Ravi Kumar informed the media that the sudden and unilateral policy orders will create serious uncertainty in the industrial ecosystem. He said actions will freeze existing expansion plans, push future investments to other states, and severely damage Telangana's hard-earned reputation for policy stability and ease of doing business.

**MS**

**LAKSHMI/HYDERABAD/MAIL/0644**

**SINGHAL EP I 24.12.25**

**IMD- EVENING**

India Meteorological Department (IMD) has issued an Orange warning for dense to very dense fog conditions over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Himachal Pradesh, Punjab, Haryana, Chandigarh, Delhi, Uttar Pradesh, Bihar and Uttarakhand for next two to three days. According to IMD, dense fog is likely over East Madhya Pradesh, Odisha, Sub Himalayan West Bengal and North Eastern states till 28th of this month. The Met Department has predicted cold to severe cold day conditions over Uttarakhand till Saturday, while cold day conditions over Bihar and East Uttar Pradesh will continue till Friday.

**<><>ARZOO/ROHAN/2037HRS**

**SJ MP-II 25.12.2025**

**CRICKET - VIJAY HAZARE TROPHY**

In Domestic Cricket, star Indian batters Virat Kohli and Rohit Sharma shamshed centuries on the opening day of Vijay Hazare Trophy yesterday. Playing for Delhi, Virat Kohli scored 131 off 101 balls while chasing a target of 299 runs set by Andhra Pradesh at the BCCI Centre of Excellence Ground 1 in Bengaluru. Delhi won the match by 4 wickets with Priyansha Arya and Nitish Rana's half centuries, adding to Kohli's ton.

On the other hand, hitman Rohit Sharma made 155 off just 94 balls against Sikkim at the Sawai Mansingh Stadium in Jaipur. Sharma's exceptional innings helped Mumbai beating Sikkim by 8 wickets while chasing a target of 237 runs.

Moreover, Bihar scored highest ever total in List A Cricket with 574 for 6 in 50 overs against Arunachal Pradesh in Plate Group match at the JSCA Oval Ground in Ranchi. Batting first, Bihar's Vaibhav Suryavanshi smashed 190 off 84 balls, while skipper Sakibul Gani remained unbeaten with 128 runs in just 40 balls. Ayush Loharuka also made a ton but got run out at a score of 116 runs. In response, Sikkim got bundled out for just 177 runs and Bihar won the match by 397 runs.

In another high scoring match, Karnataka defeated Jharkhand by 5 wickets with a massive chase of 413 runs at the Narendra Modi Stadium B Ground in Ahmedabad. Batting first, Jharkhand scored 412 for 9 in 50 overs, with skipper Ishan Kishan's 125 off just 39 balls and half-centuries by Virat Singh and Kushagra. In response, Devdutt Padikkal's 147-run innings and huge partnership with skipper and opener Mayank Agarwal heled them chasing the target easily.

**CHIRAG/NET/0410 HRS**